


# నవభూమి వరంగల్

అనుబంధం

23 ఏప్రిల్,2025 బుధవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## భూభారతితో భూ

# సమస్యలకు చరమగీతం

- కర్షకులకు మేలు చేసేందుకే ప్రభుత్వ ప్రయత్నం
- తరతరాల భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి
- భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి సీతక్క



**మంగపేట, ఏప్రిల్ 22(నవభూమి):**భూభారతితో భూ సమస్యలకు చరమగీతం పడుతుందని భూ భారతి చట్టంతో రైతులకు ధరణితో ఉన్న కష్టాలు నేటి నుండి మాయమయ్యాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ తో కలిసి హాజరై మాట్లాడారు. భూ భారతి చట్టంతో గత బీఆర్ఎస్ హయాంలోని ధరణితో రైతులు, ప్రజలు పడ్డ కష్టాలు మాయమై కాంగ్రెస్ తెచ్చిన భూ భారతి చుట్టంలా మరి వారి కష్టాలను తీరుస్తుందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లా, మండల, గ్రామ స్థాయిలో రైతులు, ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి రెవెన్యూ అధికారులతో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను తెలుసుకోని సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. రైతులు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే రోజులు పోయాయని త్వరలో రాష్ట్రంలో మళ్లీ రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించి వీఆర్ఏ, సర్వేయర్ల పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.తహసీల్దార్ నుంచి సీసీఎల్ వరకు అధికారాలు హక్కులు కల్పించామని ఇబ్బందులన్న ప్రజలు ఎవరికైనా అప్పీల్ చేసుకోవచ్చన్నారు. భూ భారతి చట్టంలో అధికారులనే కాకుండా తప్పులు చేసే వారిని శిక్షించే విధంగా చట్టంలో మార్పులు చేసినట్లు తెలిపారు. జూన్ 2 నుంచి ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి రైతుల, ప్రజల భూ సమస్యలను తెలుసుకుని ధరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. ప్రతి మనిషికి ఆదార్ ఎలా ఉందో ప్రతి రైతుకు భూధార్ కార్డు ఇచ్చి ఖాతా నెంబర్లు ఇవ్వనున్నట్లు సీతక్క తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాని కన్నీళ్లు తుడిచేందుకు భూ భారతి చట్టం అధికారులు పకడ్బందీగా అమలు చేసి



ప్రజలకు భూ భారతి అండగా ఉండనున్నట్లు మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.మండల స్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం : అదనపు కలెక్టర్ మహేందర్ భూ భారతి చట్టంతో 90 శాతం సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన భూ భారతి చట్టంతో రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. భూమి అంటే నమ్మకం, భరోసా అన్నారు. రైతులు సక్సెషన్, మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో తహసీల్దార్ విచారణ చేసి మ్యుటేషన్ చేస్తారన్నారు. 30 రోజుల్లో పరిష్కారం కాని పక్షంలో 31వ రోజు సమస్య ఆటోమేటిక్ గా పరిష్కారం అవుతుందన్నారు. అధికార వికేంద్రీకరణతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాల్లో భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. రైతులకు భూ సమస్యల పరిష్కారం గ్రామాల్లోనే జరగాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త భూ భారతి చట్టం తెచ్చి గతంలో పెండింగ్ లో ఉన్న సాదాబైనామాలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఏ ఎస్ పీ శివం ఉపాధ్యాయ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవి చందర్, తహసీల్దార్ తోట రవీందర్, ఎం పీ డి వో భద్రు, ఏవో చేరాలు, డి పీ ఆర్ వో రఫీ, సీఐ శ్రీనివాస్, ఎస్ ఐ టీ వి ఆర్. సూరి, ఆర్ఐలు శ్రీనివాస్, యేసు పాదం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## తొర్రూరుట్యాంక్ బండ్, చెన్నూరు-పాలకుర్తి రిజర్వాయర్ల

# పనులు వేగవంతం చేయాలి

- నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం
- ఎండాకాలంలో తాగునీటి కొరత ఉండొద్దు
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 22** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి,ఇరిగేషన్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో సిఈ తో కలిసి ఎమ్మెల్యే మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమవేశంలో ముఖ్యంగా ఎండాకాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.తొర్రూరు ట్యాంక్ బండ్ పనులపై ఇప్పటి నుంచే నీటి నిల్వలను కాపాడుకునే విధంగా ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన ప్రాంతాలకు నీటి సరఫరా నిరవధికంగా కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ల నీటి నిల్వల వివరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.వచ్చే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి చుక్కనీటిని ఉపయోగకరంగా మార్చేలా చూడాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ...ఎండాకాలంలో ప్రజలకు త్రాగునీటి తాకిడి లేకుండా ఉండేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చెప్పారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమిష్టి కృషితో త్రాగునీటి సమస్యను అధిగమిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే కాలువల పూడికతీత సమస్య ప్రధానంగా ఉందని, పలు ప్రాంతాల్లో కాలువల్లో భారీగా పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సక్రమంగా జరగడం లేదని, దీంతో సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.పైరుల సాగు నిలిచిపోకుండా ఉండేందుకు కాలువల పూడికతీత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా చిన్నకాల్వల విషయంలో స్థానిక అధికారులతో కలిసి పంచాయతీలు, గ్రామస్థాయి సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శాఖల వారీగా అధికారులు త్రాగునీటి ప్రాజెక్టుల అమలు, నీటి నిల్వల వినియోగ ప్రణాళిక, కాలువల పూడిక తొలగింపు తదితర అంశాలపై అధికారులు పూర్తిస్థాయిలో నివేదిక ద్వారా వివరించారు.మున్సిపల్ అధికారులు పట్టణ ప్రాంతాల్లో నీటి సరఫరాపై తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజా అక్రమ వసూళ్లను అరికట్టాలి



# ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం



# ప్రజా సేవలో దూసుకెళ్తున్న మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్

## పదవులు ముఖ్యం కాదు ప్రజల కష్ట సుఖాలే ముఖ్యం అంటున్న తోట జనార్దన్



**కాటారం,ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:**కాటారం గ్రామపంచాయతీ అంగడి బజార్ లోని కమ్మరి వాడలో గత కొన్ని రోజుల నుండి బోర్ మోటార్ చెడిపోయి నీరు రాక ప్రజలు ఇబ్బంది పడడంతో వారు మాజీ ఎంపీటీసీ సభ్యులు తోట జనార్దన్ కు విన్నవించు కోవడంతో వెంటనే స్పందించిన మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ కొత్త బోర్ మోటార్,స్టార్టర్ ఇప్పించి,ఫిట్టింగ్ చేయించడం జరిగింది.పదవులు ముఖ్యం కాదు అని ప్రజల యొక్క కష్ట సుఖాలే నాకు ముఖ్యమని ప్రజాసేవలో దూసుకు పోతున్నటువంటి తోట జనార్ధన్ కు అంగడి బజార్ కమ్మరి వాడ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు దుర్గం తిరుపతి,అక్కపాక మల్లయ్య,ఆనందం,అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మంగపేట విద్యార్థినికి ఇంటర్ ఫలితాల్లో స్టేట్ సెకండ్ ర్యాంక్



**మంగపేట, ఏప్రిల్ 22(నవభూమి):** మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మంగపేట మండల కేంద్రానికి చెందిన రావుల నీరజ అక్షయ రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించింది. 1000 మార్కులు గాను 994 మార్కులు సాధించింది. ఆ విద్యార్థి తండ్రి స్థానిక శ్రీ వైష్ణవి స్కూల్ కరెస్పాండంట్ రావుల రాజేశ్వర్ రావు మాట్లాడుతూ మా స్కూల్ విద్యార్థి కి రాష్ట్ర స్థాయి రెండవ ర్యాంక్ రావడం పట్ల హర్షం వక్త్యం చేశారు .

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**మంగపేట, ఏప్రిల్ 22(నవభూమి):** మంగపేట మండలంలో 35 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మంగళవారం రైతువేదికలో పంపిణీ చేశారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు.ముఖ్యంగా వ్యవసాయాన్ని పండుగ చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, అందులో భాగంగా రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, పంటల బీమా పథకాలతో రైతన్నలను ఆదుకుంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.




# టోల్ ప్లాజా అక్రమ వసూళ్లను అరికట్టాలి

◆ బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్

**కాటారం,ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి లోని జాతీయ రహదారి 353 సి పై గల టోల్ ప్లాజా నిర్వాహకులు వాహన దారుల నుండి అక్రమ వసూళ్లు చేస్తున్నారని అలాంటి అక్రమ వసూళ్లను వెంటనే అరికట్టాలని కాటారం బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ మేడిపల్లి టోల్ ప్లాజా నుండీ వెళ్తున్న వాహనాలకు కట్ అయినా అమౌంట్ తర్వాత ఆ వెనువెంటనే అదే ఛార్జీలను కట్ చేస్తూ వాహన దారులను టోల్ ప్లాజా నిర్వాహకులు బురిడీ కొడుతున్నారని ఆరోపించాడు.అంతే కాకుండా అదే రహదారికి సంబంధించి రోడ్డు మెయింటనెన్స్ కింద రోడ్లు బాగు చేయాల్సింది ఉండగా అలాంటివి ఏం పట్టించు కోక పోవడంతో రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని పేర్కొన్నారు.అలాగే టోల్ ప్లాజా వద్ద కనీస సౌకర్యాలైన మంచినీటి సదుపాయం,టాయిలెట్స్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు.కాటారం సబ్ డివిజన్ మండలాల ప్రాంత ప్రజల సొమ్మును వసూళ్లు చేస్తున్న టోల్ ప్లాజా నిర్వాహకులు అంతే తీరుగా



బాధ్యతాయుతంగా ఉండాల్సింది ఉండగా వీళ్ళతో ఏమవుతుందనే అహంతో అసలే పట్టించు కోవట్లేదని కిరణ్ ఆరోపించారు.ఇప్పటికైనా సంబంధిత నేషనల్ హైవే అథారిటీ అధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి అధిక వసూళ్ల పర్వాన్ని అరికట్టాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు రామిల్ల రాజబాపు పాల్గొన్నారు.

# ఘనంగా యామనపల్లి ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

◆ ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

**మహాముత్తారం ఏప్రిల్ 22 నవభూమి:** మహాముత్తారం మండలంలోని యామాన్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి హాజరయ్యారు. కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మారుమూల గ్రామాల పాఠశాలలకు అన్ని వసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందని ప్రస్తుతం యామనపల్లి ప్రభుత్వ పాఠశాలను పిఎంశ్రీ కింద సెలెక్ట్ చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. యామాన్పల్లి పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పేద విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం తప్పకుండా సహాయ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. ఎంఈఓ సంజీవరెడ్డి మాట్లాడుతూ... ఈ ప్రాంతం విద్యారంగం విషయంలో వెనుకబడి ఉందని పేద విద్యార్థుల కోసం మారుమూల పాఠశాలలకు సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మహాముత్తారం మండలంలో తను విద్యారంగం సమస్యలను పరిష్కరించి పాఠశాలల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి హెూదాలో స్థిరపడాలని ఆకాంక్షించారు.స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి మాట్లాడుతూ... తను స్కూల్లో జాయిన్ అయినప్పుడు పాఠశాలంతా అస్తవ్యస్తంగా ఉండేదని ఇప్పుడు పాఠశాల రూపురేఖలు మొత్తం మార్చి వేయడం జరిగిందన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో కేవలం ఒకే ఒక్క యామనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పిఎంశ్రీ కింద సెలెక్ట్ చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మరియు జిల్లా, మండల విద్యాశాఖ అధికారుల సహాయ సహకారులతో తనవంతుగా కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ ముందంజలో ఉంచుతున్నామన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుల రమేష్ మాట్లాడుతూ... ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల ఫలితాలలో తమ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గురుకుల సీట్లు సాధించి ప్రభుత్వ పాఠశాల సత్తా చాటారన్నారు. ఈ సంవత్సరం గ్రామ ప్రజలు, యువకులు, విద్యావంతులు ఈ పాఠశాలలో విద్యార్థుల నమోదు సంఖ్యను మరింత పెంచేందుకు సహకరించాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలకే పంపించి ప్రభుత్వ పాఠశాలను ప్రోత్సహించాలని ప్రజలను కోరారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో అందరినీ అలరించారు. తర్వాత ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ విజయ్ కుమార్, బి. భాగ్యలక్ష్మి, డి. అరుణ, పాఠశాల సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంతియాజ్, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.











# ఇంటర్ ఫలితాల్లో మంగపేట ప్రభుత్వ కళాశాల ప్రభంజనం

## అధ్యాపకుల నిరంతర కృషి తోనే మంచి ఫలితాలు

## ప్రిన్సిపాల్ నాయని వీరేంద్ర





**మంగపేట,ఏప్రిల్ 22(నవభూమి):**మంగపేట మండలంలోని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించి ప్రభంజనం సృష్టించారని ఎక్కటి సరోజిని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరేంద్ర మీడియా కు తెలిపారు. ద్వితీయ సవంత్సరం ఫలితాల్లో కళాశాల విద్యార్థులు 92 మంది హాజరవగా 83 మంది ఉతీర్ణత సాధించారు అని అన్నారు. అలాగే ప్రథమ సంవత్సరం లో 89 మంది హాజరవగా 81మంది విద్యార్థులు పాసై ఉతీర్ణత సాధించారు అని అన్నారు.ప్రథమ సంవత్సరంలో తాలూకా మధులత ఎంపిసిలో 470 మార్కులకు 460 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది.అలాగే ఆరెండా రాంచరణ్ ఎంపిసి లో470 మార్కులకు గాను 458 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. ద్వితీయ సంవత్సరంలో మహ్మద్ అశ్మి ఎంపిసిలో 1000 మార్కులకు 984 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది.అలాగే అబ్బాస్ ఇబ్రహీం ఆఫీరా ఎంపిసి లో1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకుల నిరంతర కృషి,విద్యార్థుల పట్టుదల నిరంతర పర్యవేక్షణ మూలంగానే ఇంత గొప్ప ఫలితాలు సాకారమయ్యాయని ప్రిన్సిపాల్ వీరేంద్ర అ న్నారు. మంచి మార్కులు సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం అభినందించారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో తెలంగాణ మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం

## 100% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్

**దామెర ఏప్రిల్ 22( నవభూమి):** దామెర మండలం ఓగ్లాపూర్ ఎస్బిఐటి క్యాంపస్ లో నిర్వహించబడుతున్నటువంటి తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల పరకాల బాయ్స్ -1 ఇంటర్మీడియట్ విద్యార్థులు 2024-2025 విద్యా సంవత్సర ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించి ప్రతిభ కనబరచడం జరిగింది. ఈ కళాశాలలో ఎంఈసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి.రామ్ చరణ్ 923 మార్కులు( %ఎ. చీశీ%: 2538222951 ) మరియు ఎం.డిల్లు శంకర్ 827 మార్కులు (%ఎ. చీశీ%: 2538222978 )సాధించి ఉత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో 100% ఉత్తీర్ణత మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 86% ఫలితం సాధించడం జరిగింది. ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్ అభినందిస్తూ , మరిన్ని మంచి ఫలితాలతో ఉన్నత స్థానానికి చేరుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పాఠశాల మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి చైతన్య , శ్రీ చంద్రశేఖర్ ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించడం జరిగింది.




# చికాగో మృత వీరుల స్ఫూర్తితో పోరాడుదాం

- తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య (టిఎకెఎస్) రాష్ట్ర కమిటీ సభ్యుడు దాసరి రమేష్
- 39 వ మేడే దినోత్సవం ఘనంగా జరుపుకుందాం



**కాటారం,ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలంగాణ అసంకటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు దాసరి రమేష్ మాట్లాడుతూ..భారతదేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేసే సంఘటిత రంగ కార్మికులు ఐదు కోట్ల మంది ఉన్నారని,45 కోట్ల మంది ప్రైవేటు రంగ పరిశ్రమలలో అసంఘటిత కార్మికులుగా వివిధ రంగాల్లో పని చేస్తున్నారు అని అన్నారు.సంఘటిత రంగ కార్మికులకు ఉన్న కార్మిక చట్టాలు,హక్కులు అమలు కావడం లేదని,అసంఘటిత కార్మికుల పరిస్థితి రోజురోజుకు మరింత దయనీయంగా మారుతున్న దన్నారు.దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభానికి గురైన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు బ్రతుకుతెరువు కోసం పల్లెల నుండి పట్టణాల బాట పట్టారని,నగరాల్లో భవన,నిర్మాణ,ఇతర రంగాల్లో వలస కార్మికులుగా బ్రాండెడ్ లేబర్ పని చేస్తున్నారు.అసంఘటిత రంగ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండానే కోట్లాది మందికార్మికులు పనిచేస్తున్నారు అని పేర్కొన్నాడు.ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయలేదని,మతోన్మాద ఫాసిస్ట్ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ సంస్థ లకు,పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను తీసుకొచ్చిందని అన్నారు.మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ఏర్పాటు చేయకపోగా, అమ్మడం కోసం ప్రత్యేకంగా ఒక శాఖ నే ఏర్పాటు చేసిందని,ప్రభుత్వ రంగ పరిశ్రమలను అమ్మకానికి పెట్టిందని,సుమారు 5 లక్షల చిన్న మధ్య తరగతి పరిశ్రమలు మూతపడ్డాయి అని పేర్కొన్నాడు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉన్నదని కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను తొలగించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ను తీసుకు వచ్చిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను,చట్టాల ను తుంగలో తొక్కిందని పార్లమెంటులో చర్చ లేకుండానే ఆమోదం చేసుకుందన్నారు.కార్మిక చట్టాలను తొలగించి కార్మికులకు ద్రోహంచేసిందని, కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాల రాసింది అని అన్నారు.కార్మికుల రక్త తర్పణ తో హక్కుగా సాధించి పెట్టిన 8 గంటల పని విధానాన్ని కార్పొరేట్ సంస్థలు అమలు చేయడం లేదన్నారు. పెట్టుబడిదారులు కంపెనీల్లో 10 గంటలు 12 గంటలు పని చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని,మహిళా కార్మికులకు మౌలిక వసతు లు కల్పించడం లేదని,పని భద్రత లేదని,మహిళల కు రక్షణ లేదని సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు అని పేర్కొన్నాడు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును కూడ అమలు చేసే స్థితిలో లేవన్నారు. 1992 లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రధాని పీవీ నరసింహారావు నూతన ఆర్థిక విధానాలను అమల్లోకి తీసుకు రావడం జరిగిందన్నారు.నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా కొత్తగా రెగ్యులర్ ఉద్యోగాలకు అవకాశం కల్పించ కుండ ఔట్సోర్సింగ్,కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల నియామకాలను తీసుకు వచ్చిందని ఆన్నారు.ప్రభుత్వాలు అత్యవసర సేవలు అవుట్సోర్సింగ్ సిబ్బంది నియమించి వారిని మధ్య లోనే తొలగిస్తున్నారని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేదన్నారు.పిఎఫ్, ఈఎస్ఐ,కనీస పెన్షన్, చట్టబద్ధ హక్కులు అమలు చేయాల్సి ఉందని,ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల కు రెగ్యులరైజేషన్ చేయాలి అని అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టాన్ని తీసుకు వచ్చాయి వాటిని అమలు చేసే పరిస్థితి లేదని,26 వేల రూపాయలు కనీస వేతనంగా గుర్తించాలనీ కనీస వేతన చట్టం అమలు చేయాలి అని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దోచి పెడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయన్నారు.కాకులను కొట్టి గద్ద లకు వేస్తున్నారని,కార్మికుల పొట్ట కొట్టి పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారన్నారు. కార్మికులకు ద్రోహం చేస్తున్నారు.రేక్కడితే కాని డొక్కాడనీ కార్మికులు ఐక్యం కావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం అని పేర్కొన్నాడు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను కాపాడు కుందాము అని తెలిపాడు.కార్మికులకు న్యాయమైన వేతనం,సురక్షిత పని వాతావరణం, మరియు గౌరవం కోసం పోరాడుదాం.చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం అవుదాం అన్నారు.కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని, మే డే దినోత్సవాన్ని వాడ వాడలో ఘనంగా జరుపుకోవాలని దాసరి రమేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చాడు.

# ఇనుగుర్తి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు బడిబాట కార్యక్రమం,విద్యార్థులతో ర్యాలీ

**మహబూబాబాద్ టౌన్/ ఇనుగుర్తి ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ బి. వీరన్న, ఉపాధ్యాయ బృందంతో కలిసి మంగళవారం ఉదయం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, తల్లిదండ్రులను కలిశారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత విద్య, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, పుస్తకాలు, వారానికి మూడు గుడ్లు, ఉచిత వైద్య పరీక్షలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఉన్నత విద్యాభ్యాసం చేసి, పోటీ పరీక్షల్లో విజయం సాధించిన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తారని, పాఠశాలపై నమ్మకంతో పిల్లలను చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు.హెడ్మాస్టర్ వీరన్న మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో దాతల సహకారంతో ప్రతి విద్యార్థికి టై, బెల్ట్, ప్లేట్, గ్లాస్, షూస్, బ్యాగ్‌లు ఉచితంగా అందజేస్తామని, డిజిటల్ తరగతి గదులు, ఆట వస్తువులు, గ్రంథాలయ పుస్తకాలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అలాగే, 4వ తరగతి విద్యార్థులకు గురుకుల పరీక్షల కోసం ఉచిత కోచింగ్ అందిస్తామని వెల్లడించారు.ఏప్రిల్ 23, 2025న పాఠశాల చివరి పనిదినం సందర్భంగా తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేస్తామని, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ముందస్తు బడిబాట కార్యక్రమం ర్యాలీలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరాచారి, రేవతి, సారంగపాణి, వైదుర్యం, యాకన్న, ఇనుగుర్తి క్లస్టర్ సిఆర్పి నాగవాణి పాల్గొన్నారు.



# ధరిత్రి దినోత్సవం సందర్భంగా కంబాలపల్లి జడ్పీహెచ్ఎస్‌లో ప్రత్యేక కార్యక్రమాలు





**మహబూబాబాద్ టౌన్/ కంబాలపల్లి, ఏప్రిల్ 22, నవభూమి ప్రతినిధి :** ధరిత్రి దినోత్సవాన్ని పురస్కరించుకొని కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు చెట్లకు క్యూఆర్ కోడ్‌లు రూపొందించి వాటిని చెట్లకు కట్టడం జరిగింది. ప్రతి చెట్టుకు ప్రత్యేకమైన సమాచారం అందించేందుకు ఈ సరికొత్త ప్రయత్నం చేశారు.కేర్, కన్సర్వ్, క్రియేట్ అనే అంశాలపై విద్యార్థులు తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ ఆకర్షణీయమైన డ్రాయింగ్స్ వేశారు. ప్రకృతి పరిరక్షణపై సందేశాలను తమ చిత్రాల ద్వారా తెలియజేశారు. అనంతరం విద్యార్థులు కంబాలపల్లి నర్సరీని సందర్శించి అక్కడి నుండి మొక్కలను సేకరించి పాఠశాల ప్రాంగణంలో నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను తెలియజేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఎం.డి. సోహన్ బీ నేతృత్వం వహించారు. ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, శిభారాణి, సతీష్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుగేందర్, వెంకటేశ్వర్లు, కవిత పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహనను పెంచిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 22** జిల్లాలోని పాలకుర్తి మండలం,తొర్రూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,ప్రతి మండలాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని,నిధుల కొరత లేకుండా గ్రామాల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నామని,గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఈ పనులకు నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశామన్నారు.అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి తొర్రూరు గ్రామంలో ఉన్న దుర్గమ్మ తల్లి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,స్థానిక నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లిలో ఘనంగా

# పాఠశాల వార్షికోత్సవం

**మహబూబాబాద్ టౌన్/బ్రాహ్మణపల్లి, ఏప్రిల్ 22, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా బ్రాహ్మణపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 8వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ధరావత్ భద్రు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందించడమే కాకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనాలు వంటి సౌకర్యాలను కూడా కల్పిస్తున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి, వారి సమక్షంలో ప్రతి తరగతిలో మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెడల్స్ పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధి దృష్ట్యా బ్రాహ్మణపల్లి ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ సోల్జర్స్ (బెడ్స్)అనే ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు





నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాలకుర్తి మౌనిక, మాడిశెట్టి సూర్యప్రకాశ్, గొట్టిముక్కల పవన్ రాజ్, బొమ్మెర కృష్ణమూర్తి, రాచకొండ ఉపేందర్, కుప్పం సూర్యతేజ, బానోత్ శంకర్, గిద్దె శృతి, పంచాయతీ కార్యదర్శి కుమార్, గ్రామస్తులు అక్బర్, అఫ్రోజ్, జనార్దన్, మహేష్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రజతోత్సవా సభకు

# గులాబీ దండు కదం తొక్కాలి..!

- గులాబీసైన్యాన్ని చూసి పాలకులకు వణుకు పుట్టాలి
- రజతోత్సవ,సభను విజయవంతం చెయ్యాలి
- పసునూరి నవీన్ భారత రాష్ట్రసమితి మండల అధ్యక్షులు
- నల్ల నాగిరెడ్డి మాజీ ఎంపీపీ

**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 22** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాక్షస పాలనపై బిఆర్ఎస్ పార్టీ గులాబీ జెండా 25వ రజతోత్సవ భారీ బహిరంగ సభకు గులాబీ సైనికులు కదం తొక్కి కదలి రావాలని వారు అన్నారు.జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గూడూరు, ఈరవెన్ను, తోరూర్, బమ్మెర గ్రామాలలో పార్టీ నాయకులతో రజతోత్సవం, బహిరంగ సభ సన్నాక సమావేశం నిర్వహించారు.బహిరంగ పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గతంలో కాంగ్రెస్ పాలనలో పాలకుర్తిని అభివృద్ధికి నోచుకోని పాలకుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రపంచానికి చాటి చెప్పిన అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి దయాకర్ రావు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత అమలు కాని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి పాలకుర్తి అభివృద్ధి శూన్యంగా మారిందని ఆరోపించారు. ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ 25వ రజతోత్సవ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చే పాలకుర్తి గులాబీ సైన్యాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టాలని పిలుపునిచ్చారు.పార్టీలో గొడవలు పక్కనపెట్టి సమిష్టిగా పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు.పాలకుర్తి నియోజకవర్గ ప్రజలే కాకుండా రాష్ట్రంలోని ప్రజలందరూ ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని వారు అన్నారు.ఈ సమావేశంలో ముస్కు రాంబాబు చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,బొబ్బల అశోక్ రెడ్డి ఎఫ్ఎస్సి చైర్మన్,దార శంకరయ్య మాజీ వైస్ ఎంపీపీ,మాచర్ల ఎల్లయ్య మండల ప్రధాన కార్యదర్శి,గుగ్గిళ్ళ యాకయ్య బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ మహేందర్ నాయక్,జిల్లా యువజన నాయకులు దొంతమల్ల గణేష్ మండల సంయుక్త కార్యదర్శి,వి. సోమేశ్వరరావు, కమ్మగాని నాగన్న, పులి ఐలోని, చేరిపెల్లి విజయ్ కుమార్, నక్క నాగయ్య, అండాలు, అనుముల నర్సిరెడ్డి,చిలువేరు పెంటయ్య, ఏనుగుల రామ్ రెడ్డి, మడిపల్లి కౌసల్య సోమయ్య,చిదురాల ధనంజయ్, లొంక మల్లేష్, అత్తిని గోపాల్, రంగినేని సత్యనారాయణ, బొంకూరి యాకయ్య, జంపాల రాజు, బక్క నాగేష్, లాకావత్ సురేష్ నాయక్, లాకావత్ వెంకటే , కోల నారాయణ, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అండ

### అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి జీడీ హరీష్



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 22** జనగామ జిల్లా పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన చిదిరాల రామస్వామి అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలను ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చిదురాల శ్రీనివాస్ (గడ్డం) టీచర్ కి ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ ప్రతినిధులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్, మృతుడి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించాలి

### జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్,కన్నారపు.పర్సు రాములు



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 22** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో రైతులకు ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళ వారం ఛైర్మెన్ బసుక.శివరాజ్ యాదవ్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందనీ జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ కన్నారపు.పర్సు.రాములుతెలిపారు. ఈకార్యక్రమంలో గొంగళ్ళ.కుమార్ పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి ఏప్రిల్ 22 :(నవ భూమి)** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు క్రీ.శే. గుంజల రాజి రెడ్డి కుమారుడు విజయ్ రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమం లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన. రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### ఇసుక రీచ్‌లలో అక్రమ వసూళ్ల

# దందాను అరికట్టాలి

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్
- తెలంగాణ రాష్ట్ర ప్రజా ఫ్రంట్ డిమాండ్

**కాటారం,ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మంగళవారం రోజున పత్రిక విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ.. ఒక్కో ఇసుక లారీకి సీరియల్ కు 1000/- ,లోడింగ్‌కు 500/-, జెసిబికి 300/- ఇలా 1800/- నుండి 2000/- వరకు వసూలు చేస్తున్నారని,రోజుకు 700 నుండి 900 లారీ లకు అదనంగా డబ్బులు వసూలు చేస్తున్న ఇసుక మాపియా తగ్గేదేలే అంటున్న రీతిలో వసూళ్లు చేస్తున్నారని ఆరోపించాడు.ఎలికేశ్వరం 2, అంబట్ పల్లి1,2, మహాదేవపూర్(పూసుకు పల్లి)1,పలుగుల 8,9, విలాసాగర్ 3,రీచ్ లను నిర్వహిస్తున్నగుత్తేదారులు ముఖ్యమంత్రి ఆదేశాలతో గత నెలలో వారం రోజులు పోలీస్,రెవెన్యూ,మైనింగ్ శాఖల అధికారుల హడావుడితో తగ్గుముఖం పట్టగా, మళ్లీ షరా మామూలుగా వసూళ్ల పర్వం కొత్త పద్ధతిలో కొనసాగిస్తున్నారని ధ్వజమెత్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక రీచులలో అక్రమాలు జరుగుతున్నాయని,ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోందని,కోట్ల రూపాయలు విలువ చేసే ఇసుక పక్కదారి పడు తుందని నిఘా వర్గాల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.దీంతో అక్రమ ఇసుక రవాణా పై దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి పోలీస్, రెవెన్యూ,మైనింగ్ శాఖ అధికారులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి ఇసుక రీచ్ లలో నిఘాను పటిష్టం చేశారు.ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి ఇసుక రీచ్ నిర్వాహకులు ఏ విధంగా గండి కొడుతున్నారో అధికారులు ఆరా తీశారు. అదనపు బకెట్, లోడింగ్ చార్జీల పేరుతో ఒక్కో లారీ కి ఐదు నుండి ఏడు వేల రూపాయలు వసూలు చేసినట్టు అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదికను పంపించారు.దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని భావించిన సీఎం రేవంత్ రెడ్డి అదనపు బకెట్ దందా,లోడింగ్ చార్జి వసూళ్లను అరికట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పోలీస్ రెవెన్యూ మైనింగ్ శాఖ అధికారులు మూకుమ్మడి గా తనిఖీలు నిర్వహించడంతో వసూళ్ల పర్వం కొన్ని రోజులు సద్దుమణిగింది.దీంతో అధికారులు కూడా అటు వైపు వెళ్లడం ఆగిపోయింది.ఇదే అదునుగా భావించిన ఇసుక క్వారీ నిర్వాహకులు



కొత్త దందాకు తెరలేపారు.సీరియల్ పేరుతో 700/- రూపాయలు,లోడింగ్ చార్జి పేరుతో 500/- రూపాయలను లారీ డ్రైవర్ల వద్ద నుండి బల వంతంగా వసూలు చేస్తున్నారు.ఇదేంటని ప్రశ్నిస్తే వారి లారీలను లోడింగ్ చేయకుండా ప్రక్కన పెట్టిస్తున్నారు.ఇసుక రీచ్ లలో నిఘా నేత్రాలను సైతం ఏర్పాటు చేసినప్పటికీ వసూళ్ల పర్వం మాత్రం ఆగడం లేదంటే ఇసుక మాఫియా ఎంతకు తెగించిందో అర్థం అవుతుంది.సంబంధిత శాఖ అధికారులు కన్నెత్తి కూడా ఇసుక రీచ్ ల వైపు చూడడం లేదు.మామూళ్ల కు అలవాటు పడ్డ అధికారులు ప్రభుత్వానికి ఆదాయం ఏమోగాని సామాన్యుడికి మాత్రం ఇసుక భారం తప్పడం లేదని పీక కిరణ్ పేర్కొన్నాడు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక రీచ్ లలో జరుగుతున్న అక్రమ వసూళ్లను అరికట్టాలని డిమాండ్ చేశాడు.

### చెరువులను చెరబడుతున్న వారిపై

# క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- కాటారం డిఎస్పీగడ్డం రామ్మోహన్‌రెడ్డికి పిటిషన్ అందజేత
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్
- బీఎస్పీ ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రాజ్ కుమార్

**కాటారం,ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో పలు చెరువులలోని మట్టిని కొందరూ భూ బకాసురులు రాత్రికి రాత్రే అక్రమ రవాణా చేస్తున్నారని మంగళవారం రోజున డివైఎఫ్ఐ ఆద్వర్యంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో కాటారం మండల పరిధి లోని వివిధ చెరువులను రాత్రికి రాత్రే చెరువుల పరిరక్షణ నిబంధనలకు విరుద్ధంగా యాక్ట్ 1905 ను ఉల్లంఘిస్తూ ఎటువంటి అనుమతులు లేకుండా కొంతమంది అక్రమార్కులు చెరువులను చేర బడుతున్నారని,సుమారు ఇప్పటి వరకు మూడు కోట్ల రూపాయలకు పైచిలుకు విలువ చేసే మట్టిని తరలించారు అని,దీని ద్వారా చెరువులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని అని పేర్కొన్నాడు.కాటారం పరిధిలోని పోతుల్వాయి శివారులోని నల్లగుంట,విలాసాగర్,శంకరాంపల్లి, దేవరాంపల్లి,పరికిపల్లె గ్రామాల చెరువులలో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని తక్షణమే మట్టిని దోపిడీ చేస్తున్న అక్రమార్కులపై సమగ్ర



విచారణ జరిపి తెలంగాణ ల్యాండ్ ఎంక్రోచ్మెంట్ చట్టం 1905 సెక్షన్ 5, 6,7, వాల్టా చట్టం 2001 సెక్షన్ 3, 4, 6 పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 సెక్షన్ 15 ల ప్రకారం చెరువుల పరిరక్షణ నిబంధనలు ఉల్లంఘించి మట్టిని దోచుకుంటున్న వారిపై చట్ట పరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి కి ఇచ్చిన పిటిషన్ లో తెలిపినట్లు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ తెలియజేశారు.అధికారులు పట్టించుకోకపోతే చెరువుల పరిరక్షణ కోసం డివైఎఫ్ఐ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నాడు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయురాలికి సన్మానం

**మహాముత్తారం ఏప్రిల్ 22 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ సబ్జెక్ట్ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించి స్టేషన్ ఘన్పూర్ కు బదిలీపై వెళ్తున్న ఏరుకొండ రజిని అనే ఉపాధ్యాయురాలను తోటి ఉపాధ్యాయులంతా కలిసి శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఒకే పాఠశాలలో ఇంతకాలం కలిసిమెలిసి పనిచేసినందుకు జ్ఞాపకాలు నెమరేసుకొని బదిలీపై వెళ్తున్నందుకు బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లావుడ్య ప్రకాష్, ఉపాధ్యాయులు హట్కర్ దేవి సింగ్, జాటోత్ రాంసింగ్, అజ్మీర మంజుల, రఘుపతి రెడ్డి,



జయ మధుకర్ రావు లతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలి

## కొనుగోలు కేంద్రంనూర్ పరిశీలించిన అదనపు కలెక్టర్

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిధి** ఏప్రియల్22 జిల్లాలోని బచ్చన్నపేట మండలం కొడవ టూర్ గ్రామంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ మంగళవారం సందర్శించి, పరిశీలించారు. ఈసందర్భంగా రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు, గన్ని సంచులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్మిల్లులకు తరలించాలని ఎలాంటి అలసత్వంతగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వా హకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకొని, మద్దతుధర పొందాలని తెలిపారు. ఈకేంద్రం పరిశీలనలో డీటీ సీఎస్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలలు, బాలింతలు, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**మహాముత్తారం ఏప్రిల్ 22 నవభూమి:** మహాముత్తారం మండలం ప్రేమ్ నగర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాముత్తారం క్లస్టర్ సూపర్వైజర్ వీణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ...తల్లులకు పోషణ విలువలు అదనపు ఆహార విశిష్టత తల్లిపాల ఆవశ్యకత రక్తహీనత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలియజేశారు. పౌష్టికాహార లోపంతో బాధపడే చిన్నారులను గుర్తించి తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం, తద్వారా చిన్నారులు కిశోర బాలికలు బాలింతల పోషకాహార లోపం నుంచి విముక్తులను చేసేందుకు లిపోషణ పక్వాడలి కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ప్రేమ్ నగర్ అంగన్వాడి టీచర్ జాటోత్ చారణ్ బాయి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, అక్షరాభ్యాసాలు, అన్నప్రాసనాలు తదితర ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. గర్భిణిగా ఉన్నప్పుడు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ సక్రమంగా పుట్టడం, నార్మల్ డెలివరీ అవ్వడం మంచి బరువుతో, బిడ్డ ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉంటాయని, గర్భిణీలు రక్తహీనత లేకుండా చూసే విధంగా అంగన్వాడీల లో ఆరోగ్య లక్ష్మి భోజనం అందిస్తున్నట్లు, గుడ్డు పాలు ఆకుకూరలతో కూడిన భోజనం అందించడం ద్వారా రక్తహీనత లోపాన్ని లేకుండా చూడడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రేమనగర్ ఆరోగ్య కార్యకర్త %చీవీ% సులోచన, ఆశ వర్కర్ గడ్డం సుజాత, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాంకుడోత్ శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ప్రమీల, గర్భిణీలు జర్పుల ఉష, బాలింతలు జాటోత్ నిర్మల, సోనీ లావణ్య కృష్ణవేణి, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## మహబూబాబాద్ కేజీబీవీ విద్యార్థినుల కృషి:

# ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రదర్శన

**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 22, నవభూమి ప్రతినిధి:** మంగళ వారం విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీలు) ప్రతిభను కనబర్చాయి. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరైన 244 మందిలో 174 మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించగా ఉత్తీర్ణత శాతం 71.31 శాతంగా నమోదైంది. ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షలకు హాజరైన 239 మందిలో 206 మంది విద్యార్థినులు విజయాన్ని సాధించి ఉత్తీర్ణత శాతం 86.19 శాతంగా నమోదైంది. కేజీబీవీ గంగారం పాఠశాల ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరాల్లో 100 శాతం ఫలితాలు సాధించగా కేజీబీవీ గూడూరు పాఠశాల రెండవ సంవత్సరం ఫలితాల్లో 100 శాతం విజయాన్ని నమోదు చేసింది. గ్రూప్ వారీగా టాపర్స్ వివరాలు చూస్తే ఎం.పి.సి గ్రూప్ లో మొదటి సంవత్సరం టాపర్ పి. జ్యోష్ణ కేజీబీవీ గంగారం పాఠశాల నుండి 427 మార్కులు (470లో) సాధించగా రెండవ సంవత్సరం టాపర్ వి. భార్గవి అదే పాఠశాల నుండి 944 మార్కులు (1000లో) సాధించింది. బై.పి.సి గ్రూప్ లో మొదటి సంవత్సరం టాపర్ ఎం. సంజనా



403 మార్కులు (440లో) సాధించగా రెండవ సంవత్సరం టాపర్ వి. ఐశ్వర్య 972 మార్కులు (1000లో) సాధించింది. సి.ఇ.సి గ్రూప్ లో మొదటి సంవత్సరం టాపర్ ఎస్. కావేరి 448 మార్కులు (500లో) సాధించగా రెండవ సంవత్సరం టాపర్ ఎన్. అంకిత 913 మార్కులు (1000లో) సాధించింది. ఎం.పి.హెచ్.డబ్ల్యూ గ్రూప్ లో మొదటి సంవత్సరం టాపర్ బి. రాజేశ్వరి 488 మార్కులు (500లో) సాధించగా రెండవ సంవత్సరం టాపర్ పి. సత్యవేధ 916 మార్కులు (1000లో) సాధించింది. ఈ ఫలితాల నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి డా. ఏ. రవీందర్ రెడ్డి విజయం సాధించిన విద్యార్థినులను, 100 శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రత్యేక అధికారులను, సిబ్బందిని అభినందించారు. విద్యార్థినులు తమ కృషితో పాఠశాలలకు మంచి పేరు తీసుకువచ్చిన తీరు గర్వించదగినదని ఆయన అన్నారు.



## భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా

# భూభారతి అధికారాల వికేంద్రీకరణ

- జియో మ్యాపింగ్తో పక్కాగా భూమి హద్దుల నిర్ణయం
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 22** భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై రైతులు సంపూర్ణ అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళ వారం, జిల్లాలోని నర్మెట మండలం అమ్మాపూర్ రోడ్డులో కేఎస్ఆర్ గార్డెన్స్,, తరిగొప్పుల మండలంలోని రైతు వేదికలో భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈకార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. భూసమస్యలను పరిష్క రించేందుకు ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈచట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. ఈచట్టంలోని అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు కూడా అవగాహన కల్పించాలనిపిలుపునిచ్చారు. భూసమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలంలోపు భూభారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూభారతి చట్టం ప్రకారం భూసంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువులోపు పరిష్క రించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఈభూభారతి చట్టంలో ఉందని, అంతే కాకుండా ఈచట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్కూడాఅందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడ%శీ%తో భూవివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించిందని వెల్లడించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించు కునేందుకు తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాల్లో రికార్డులు ప్రదర్శించడం (డిస్ ప్లే) జరుగుతుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులనునియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూరికార్డులు భూభారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూహక్కుల రికార్డుల్లో సెక్షన్ 4(4) కింద తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగాదరఖాస్తుచేసుకోవాలని సూచించారు. పెండింగ్లోన్ సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అంతకుముందు భూభారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కోఅంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహనకల్పించారు. అదే విధంగా సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా, వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి, నివృత్తి చేశారు. ఈఅవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ లు మహిపాల్ రెడ్డి, రామానుజ చారి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కస్తూరిబా విద్యార్థినులు




**కాటారం,ఏప్రిల్ 22 నవభూమి ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం రోజున విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో కాటారం మండల కేంద్రం లోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యార్థులు ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ర్యాంకు లలో సత్తా చాటారని పాఠశాల ప్రిన్సిపల్ చల్ల సునిత తెలిపారు.వివరాల్లోకి వెళితే ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో వి.ఆస్విత 455/470 (ఎంపీసీ),పి.మల్లిక 431/470 (ఎంపీసీ), ద్వితీయ సంవత్సర ఫలితాల్లో డి.అంజలి 844/1000 ( ఎంపీసీ),కె.సంధ్య 801/1000 (బైపిసి) అను విద్యార్థినులు ఫలితాల్లో సత్తాచాటారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులను పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించండి




**మహాముత్తారం ఏప్రిల్ 22 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మహాముత్తారం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పిల్లలు బడికి పెద్దలు పనికి అంటూ నినాదాలు చేస్తూ బడి ఈడు పిల్లలు బడికి రావాలని ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి వీధుల్లో తిరుగుతూ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. పిల్లల్ని ప్రైవేట్ స్కూలుకు పంపే తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల యొక్క గొప్పతనాన్ని విలువను వారికి తెలియజేస్తూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించి ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల హన్మంతాపూర్లో గ్రాడ్యుయేషన్ డే



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్22**నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు, గ్రాడ్యుయేషన్డే వేడుకల సమావేశం ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సామల కమల పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ,ప్రాథమిక విద్యలో రాటుదేలితేనే ఉన్నత విద్యాభ్యాసం తేలికమవుతుందని అన్నారు. అనంతరం వారికి సర్టిఫికెట్స్, మెమోంటోస్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ వి.ఆశలత ఉపాధ్యాయులు పి.విద్యావతి, గుర్రాల కర్ణాకర్, మినలాపురం పవన్ ,సి ఆర్ పి రవీందర్ లాల్, అంగన్వాడి టీచర్స్ మమత, సంధ్య ఆయాలు అనిత, స్వప్న,ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### పారదర్శకంగా ఇందిరమ్మ

# ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

- ఏప్రిల్ 30 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రతి దశలో లబ్ధిదారులకు సహకారం అందించాలి
- భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి కృషి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి






**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 22, నవభూమి ప్రతినిధి:** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి పై కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి,లతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని, దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్దన సాయం అందడం లేదని, మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి 3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే మన తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడత లో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, జనాభా ఆధారంగా గ్రామాలకు, మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.గ్రామాలు, మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని, ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30 లోపు మరో సారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని, ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద లక్ష రూపాయలను ఇటీవలే విడుదల చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో గ్రౌండ్ అవుతున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని, బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున, ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు. మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు. పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశ లోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు. 5 లక్షల రూపాయల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరు పేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు. సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని, వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జిం3 మోడల్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడత లలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు. 4 మండలాలో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచ తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు, జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పై అధికంగా ఉంటుందని అన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25% రాయితీని అందించామని, దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు. మరోసారి ఎల్.ఆర్.ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్ళి, ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణవేణి, గణేష్, ఈఈ హౌసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ

### తెలంగాణ మాజీ తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు మహమూద్ అలీ

### ఘనంగా స్వాగతం పలికిన బిఆర్ ఎస్ మైనార్టీ నాయకులు



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 22** జనగామలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ మంగళవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈసందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ నుండి వరంగల్ ఎల్కతుర్తిలో ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ రజోత్సవ మహాసభ పర్యవేక్షణకు వెళ్తున్న సందర్భంగా జనగామ ఆర్టీసీ చౌరస్తాలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించడం జరిగిందనీ తెలిపారు.తెలంగాణలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన ఘనత కేసిఆర్కె దక్కుతుందని ఇదిఎంతో గర్వ కారణమన్నారు. కెసిఆర్ ఒకగొప్ప సెక్యులర్ నాయకులని తెలంగాణ తెచ్చుడా? లేదా సచ్చుడాఅనినినాదించితెలంగాణసాధించి. సాధించిన ఈ తెలంగాణ రాష్ట్రాన్ని గత10 సంవత్సరాలలో దేశంలోనే నంబర్ వన్ గా ఈ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ఒక గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొని యాడారు.బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27న జరిగే బిఆర్ఎస్ 25 వసంతాల రజోత్సవ సభకు అధికసంఖ్యలోతరలివచ్చి ఈమహాసభను విజయవంతం చేయాలని అందరినీ కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ సలీం బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు సాజిద్భాయ్ సయ్యద్ జాంగిర్ హుస్సేన్ గులాం భాయ్. జానీభాయ్.హంసాత్ ఫౌండేషన్ అధ్యక్షులు బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు మహమ్మద్ యాకుబ్ పాషా.రిజ్వాన్అన్వర్పాషా.ఆమీర్ అక్రమ్.అక్బర్.అక్తర్.పజిల్. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పానుగంటి ప్రవీణ్. తిప్పారపు విజయ్.రాజేష్రెడ్డి రాజ్ కుమార్లు కలిసి మహమూద్ అలీకి ఘనంగాస్వాగతం పలికి శాలువాతో సత్కరించారు ఈకార్య క్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారత కమిటీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్22** లోక్సభ, రాజ్యసభసభ్యులతో కలిసిఏర్పాటు చేసిన మహిళా సాధికారత కమిటీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యను సభ్యుర్యాలుగా నియ మించారు.ఈమేరకు లోక్సభసెక్రటరీజనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ మంగళవారం ఒక బులెటిన్ విడుదల చేశారు. కమిటీ చైర్ పర్సన్గా దగ్గుబాటి పురందేశ్వరి నియమితు లయ్యారు. లోక్సభ నుండి లవ్లీ ఆనంద్ మరో17మంది సభ్యులుఉన్నారు.రాజ్యసభ నుండి సంగీతా బల్వంత్ సహా 9 మంది సభ్యులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక అందజేసిన ఉప్పల

**కల్వకుర్తి,తలకొండపల్లి,ఏప్రిల్22,నవభూమి:**-రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లిగ్రామానికి చెందినతాడెం చుక్కమ్మఆనారోగ్యంతో మంగళవారం రోజు మృతి చెందింది. గ్రామ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు పబ్బ సంపత్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3,000(మూడువేల రూపాయలు)ఆర్థిక సహాయం అందజేశారు.

### రాజీవ్ యువవికాసం అమలుకు

# బ్యాంకర్లు సహకరించాలి

- ◆ భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత
- ◆ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్ 22:** బరాజీవ్ యువ వికాస% అమలుకు బ్యాంకర్లు సహకరించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.మంగళవారం కలెక్టరెట్లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్తో కలిసి కలెక్టర్ రాజీవ్ యువ వికాస పథకం గురించి బ్యాంకర్లతో వాల్టా చట్టం ప్రకారం జిల్లాలో చేపట్టాలిసిన చర్యలపైన వివిధ శాఖల అధికారులతో రివ్యూ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దర ఖాస్తులను పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు.నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జాబితా రూపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మండల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలోఎంపీడీవోలు,బ్యాంకుమేనేజర్లు కమిటీసభ్యులు మండలాల్లోని కార్యాచరణ రూపొందించుకొని ప్రతిదరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అర్హులైన వారిజాబితా రూపొందించాలన్నారు.క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా జరగాలని అనంతరం జిల్లాస్థాయి కమిటీకి జాబితాలను అందించాలన్నారు బ్యాంకర్లు సమన్వయంతో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్,పట్టాదారు పుస్తకం సదరంసర్టిఫికెట్ ఇతర దృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.పథకం అమలకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ కోరారు.భూగర్భ జలాల పరిరక్షణ అందరి బాధ్యత భూగర్భ వనరులను కాపాడుతూ.నీటిని సంరక్షించేందుకు ప్రభుత్వం రూపొందించిన వాల్టాచట్టంని జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు భూగర్భ జలాల పరిరక్షణ పై మంగళవారం భూగర్భ జలాల పరిరక్షణకమిటీ సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, భూగర్భ జలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలిపారు భూగర్భ జలాలను కాపాడుతూ, వాటిని పెంపొందించడంలో భాగంగా వివిధ శాఖల అధికారులు తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన నివేదిక లను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు జిల్లాలోనిగృహాలు,పరిశ్రమలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఇంకుడుగుంతలు, ఫామ్ పౌండ్ లు విస్తృతంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు నీరు ఎక్కువ ఎక్కడ నిలబడుతుందని ఇంకుడుగుంతలుఎక్కడ నిర్మించాలనేది గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని ఇంకుడు గుంతల నిర్మాణాల్లో ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వాములను చేయాలని కలెక్టర్ సూచి%శీ%చారు.ప్రతి గృహంలో ఇంకుడుగుంతలుఏర్పాటుచేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఇంకుడు గుంతల నిర్మాణం సరైన రీతిలో చేపట్టాలని నీరు ఇంకుడు గుంతలోకి వెళ్ళు విధంగా నిర్మాణాలు ఉండాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు వసతి గృహాల్లో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు.పట్టణప్రాంతాల్లో కమర్షియల్ ప్రదేశాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి తగిన ప్రదేశాలు గుర్తించాలన్నారు.నీటివృధాపై అవగాహన కార్య క్రమాలు నిర్వహించాలన్నారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు.. ఇంకుడు గుంతలు త్రవ్వటం,విస్తృతంగా చెట్లు నాటడం ద్వారానే భూగర్భ జలాలను పెంపొందించవచ్చని కలెక్టర్ తెలిపారు.అన్ని శాఖల అధికారులు, ప్రజలు అందరూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈసమావేశంలో పిడి డిఆర్డిఏ వసంత, డి పి ఓ స్వరూప, అన్ని సంక్షేమ శాఖల జిల్లా స్థాయి అధికారులు,మాధవి లత,విక్రమ్,రవీందర్లు, లీడ్బ్యాంకు మేనేజర్ శ్రీధర్, బ్యాంకర్లు పాల్గొన్నారు

### మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమాన్ని

# విజయవంతం కోసం శ్రమించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియల్22** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంగా నిర్వ హించబోయే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సన్మాన కార్యక్రమ విజయవంతం కోసం జాతియావత్తును ఏకతాటిపై తీసుకు వచ్చేలా నాయకులందరూ శ్రమించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ కోరారు.మంగళవారం స్టేషన్ఘనపూర్ మ%శీ%డల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధవిభాగాల స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈసమావేశానికి ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్ మాదిగ అధ్యక్షత వహించగా, జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మూడు దశాబ్దాల అలుపెరగని సామాజిక ఉద్యమ నిర్మాతగా వర్గీకరణ విజయ ఫలాలను జాతికి అందించి చిరస్మర ణీయుడిగానిలిచినపీడితవర్గాలఆత్మగౌరవ, హక్కులఉద్యమప్రతీక మందకృష్ణమాదిగకు దేశఅత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ అవార్డు రావడం, అలాగే మూడు దశాబ్దాల ఉద్యమ చిరకాల ఆకాంక్ష అయిన వర్గీకరణ నెరవేరడంతో ఘనంగా సత్కరించుకొని చైతన్య స్ఫూర్తిని సభతో పొందాలన్నారు.స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతిగ్రామాన్ని, ప్రతిహృదయాన్ని తట్టిలేపేలా అన్ని రాజకీయ పక్షాలను ,ఉద్యమ సంఘాలను ఏకంచేసి ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. జాతిఅధినేతకు అన్ని పక్షాలు ఏకమై ఘనసన్మానం చేసేలా మన అస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా శ్రమించాలని జాతి చైతన్యం మీదనే మన వర్గాల భవిష్యత్తు ఆధారపడి ఉన్నదని అందుకు అందరిని కలుపుకొని ముందుకు నడవాలనికోరారు .సభవిజయవంతం కోసం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాల జిల్లా రాష్ట్రస్థాయి నాయకులందరూ వ్యక్తిగతంగా పనివిభజన చేసుకొని మండలాల వారీగా ఇన్చార్జులుగా ప్రకటించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ, ఎమ్మెస్పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బోట్ల మహేష్ మాదిగ,ఎం.ఎస్.పి జిల్లా ఉపాధ్యక్షులు నలిమెల నాగరాజు మాదిగ, రడపాక ఆధాం మాదిగ, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి గోవిందు ఇస్సాకు మాదిగ ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాస్ మాదిగ హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ్డు శాంతి సాగర్ మాదిగ ,స్టేషన్ ఘన్పూర్ మండల ఎం ఎస్ పి అధ్యక్షులు గాదె శ్రీధర్ మాదిగ ఎమ్మార్పీఎస్ స్టేషన్ ఘన్పూర్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్ మాదిగ, జిల్లా నాయకులు దర్శనాల రవి మాదిగ, జిల్లా కార్యదర్శులు మంద శ్రీనివాస్ మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ ,రఘునాథపల్లి ఎంఎస్పీ మండల అధ్యక్షులు సురేందర్ మాదిగ , ఎమ్మార్పీఎస్ జఫర్గడ్ మండల అధ్యక్షులు గాదెపాక మహేందర్ మాదిగ, లింగాల ఘనపూర్ మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల అధ్యక్షులు అన్వేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ మండల నాయకులు మేడ స్వామి మాదిగ గాదె రామచందర్ మాదిగ మరియు అన్ని మండలాల నుండి నాయకులు పాల్గొన్నారు.

